# అంతరాలు

చావాశివకోటి

## పెద్ద దొర నడుస్తున్నడు.
## ఎనక, కచ్చుడంల, పెద్దొరసాని ఉంది.

కచ్చుడం ముందు- ఎట్టోడు రాములయ్య- సొంగలు వడేట్టుగా లగెత్తుతుండు.

దొరిసానికి నిండు నెలలు- నొప్పులొచ్చినయి- అందుకే దవాఖానాకు దౌడు తీన్తాంది కచ్చుడం. గసిపెడుతూ దవాఖాన ముందర ఆగింది కచ్చుడం.

దొరసాన్ని- దవాఖానలోకి చేర్చిన్రు-

ఫోనుగొట్టి అప్పుడే మగడి పక్కలో జొరబడుతున్న డాక్టరమ్మను పిలిపిచ్చిన్రు.

మాపటేళ్ళకు- పండంటి బిడ్డను గన్నది దొరసాని.

బిడ్డకు నీళ్ళోసిందాకా- అడనే ఉన్నారంతా-

ఆనక బయలుదేరింది కచ్చుడం- 'గడీ'ల ఆగింది.

ఆడపావలు, సంబరంగా ఎదురొచ్చి- దొరసాన్ని పువ్వులెఖన తీసకపోయిన్రు. కచ్చుడం ఇడిసి, గిత్తలకి నీళ్ళు తాపి, గాటన కట్టేసి వరిగడ్డె జనపపొల్లూ గాట్లోపెట్టి 'దొర ఎదురుంగపోయి, మొక్కేసి 'గుడిసెకుపోయొత్త దొర' అన్నాడు ఎట్టోడు

దొర ఒక్కసారి తేరిపార జూసి, 'పోతన్నవా?' అని 'ఇగో! దొరొచ్చిండని బాలయ్యకు జెప్పు, వాడిక 'కల్లు' పసందుగుండాల- దొర రాలేదని ఆమ్మ్నకు నేను! బేగి చెప్పు-

'అట్టనే దొర'

'ఆ! వచ్చేటప్పుడు శ్రీరాముల్ని తోలకరా మనందవాఖానకు పోయిననాడు పల్లీకాయ తేసుకొని పట్నంబోయెగద! లెఖగట్టి చెప్తడు'

'ఔదొర.'

'రామలచ్చి కనపడలేదు గడీల- దొరసానొచ్చిందని చెప్పిపో'

'అట్టనే దొరా'

'పోయి బేగిరా. పొగాకులురిగెయ్యక సానారోజులయింది'

'అట్టనే వస్తి' అని మొక్కేసి - బయటకు నడచిండు.

'నికరంగ ఆరు దినాలాయె- గుడిసెవదలి- ఇప్పటి దనక రాత్రీ పగలూ దొరసేవలోనే ఉంటిని గదా. పోలమ్మా- పోరడూ ఎట్ట ఉన్నరో ఏందో?' అనుకుంటూ గడీ దాటిండు.

'గడీకి రాంగనే- దొరకు కల్లుగావాల్సొచ్చె- పక్కలోకి ఆడపావ కావాల్సొచ్చె, నంజుకు రొయ్యేలు తేంది కుదరదాయె. ఇప్పసారా సీసా పక్క పక్కన ఉండాల్సొచ్చె గదా!

ఇంటికాడ ఉన్నదాన్నీ- పోరణ్ణీ చూసుకునేందుకు గుడిసెకు పోయొస్తనంటే- నాల్గయిదు పనులు జెప్పంది ఊకోడెందుకని? ఇది సాగుబాటయితదా? బుద్ధితీరా? అనిడిగి ఎంతకీ నమజ్‌గా లేదు.

★ ★ ★

ఐలమ్మ, పోరడితో- ఆడతంది గుడిసె





## 'కాస్ట్యూమ్' రహస్యం!

ఈ మధ్య 'అందాజ్' చిత్రానికి సంబంధించిన ముహూర్తం షాట్‌లో 'జూహీ చావ్లా' అనిల్ కపూర్‌తో వేస్తోంది. అదే సమయంలో అటు వచ్చిన 'చింకీపాండే' ను చూసి తను ధరించిన కాస్ట్యూమ్‌ని 'దుపట్టా' తో కవర్ వేసుకొంది. అది చూసి అనిల్ కపూర్ 'మంకీ' చూపుల్నిచూసి భయపడ్డావా' అని అడిగాడు. కాదని అదే డ్రెస్సును 'తడిపార్' చిత్రంలో 'మిథున్ చక్రవర్తి' ప్రక్కన ధరిస్తున్నానని, ఆ విషయం అతను అక్కడ చెప్పేస్తాడన్న భయంతో అలా వేశానని చెప్పిందట.

ముందు.

అప్పుడప్పుడూ గోరుముద్దలు పెడతంది.

వీడ్ని చూడంగనే ఐలమ్మ మొఖం చేటంతయింది. పోరడు వరుగునొచ్చి సంకెక్కిండు సంబరంగ- అయ్య అంటూ.

'ముఁవా! ఇప్పుడే వస్తివా?' అంది- 'పోరడికింత బెల్లమ్ముక్కయినా తేలేదు' అనుకుంటూ.

'దొరసానికి ఎట్లున్నది?' అడిగింది.

'బాగానే ఉంది'

'చల్లంగ కన్నదా?'

తలూపిండు-

రాత్రయింది. ఎన్నెలొచ్చింది నల్లంగ.

ఆరు బయట, ఐలమ్మ పక్కన గూకుని పోరణ్ణి ఒళ్ళో ఏసుకొని ఊసులాడుతున్నాడు రాములయ్య. ఇంతలో-

'దొరా! దండం' అన్నమాట వినవడి ఉలిక్కిపడ్డాడు.

'నన్ను దొర' అనెటోడు గూడ ఉన్నాడా? అనుకుంటనే దిగ్గున లేచి చూసిండు.

'మాష్టినోడు-' నిజంగానే మొక్కేస్తూ దూరదూరంగ నిల్చుని ఉన్నడు- తల గుడ్డ- చేతిలో కనిపించింది.

'ఓరి! నువ్వా భజరంగం' అని స్థిమితపడి. 'బాగున్నవు గద!' అన్నాడు రాములయ్య.

'అమ్మోరి దయవల్ల నల్లంగనే ఉన్నందొర నీబాంచెను' అన్నాడు వంగి.

'జముకులెయ్యి- కథలు చెప్పటంలే?' అడిగిండు.

ఈ పొద్దే వస్తిమి. ఏలుకున్న దొరల్ని మొదట కలవాలగద! ఈ పొద్దు మన దొరసాని 'గుండ' పెడతనన్నది' అన్నాడు.

ఐలమ్మ, వండిన వరిగ అన్నం కుండను తెచ్చి బయట పెట్టింది.

కండవా పట్టిండు భజరంగం.

దాన్లో బోర్లించి, ఇంత కొరివికారం ముద్ద దానిపైన వేసింది- ఎడంగ నిల్చుని 'దొరసానీ' అని మొక్కేసి, వెనక్కి మళ్ళిండు భజరంగం.

'దొరసాని' అంటే దొరముండా? అట్లయితే ఆడపావలతో పాటీనా దొరసాని? మరి దొర, దొర, దొర' అని గొణుక్కున్నడు రాములయ్య.

అసలు 'దొర' అంటే రాజా? దాతా? దేవరా?

కాదు- కాదశ-

'దొర! దొర! ఆ! నేను గడీలకి పోయినపుడు- పెద్దొరని నేను 'దొర' అంట.

భజరంగం నన్ను 'దొర' అంటడు గదా!

మీ దొర, జాగీర్దారొస్తే సలాంజేసి 'దొర' అంటడు.

జాగీర్దారేమో- తానేదారొస్తే- 'దొర' అని పిల్చుంటడు.

అసలు దొరంటె ఏంది?

దొర ఎవడు?

నేనా?

మా దొరా?

జాగీర్దారా?

తానేదారా?


## అద్భుతమైన సిద్ధ ఉంగరం

ఈ ఉంగరాన్ని ధరించినా, మీ దగ్గరుంచుకొన్నా, మీరు ఎవరిని పిలిచినా, వారు మీ పాదాల చెంతకు చేరుతారు. వ్యాపార లాభం, కోర్టు లావాదేవీల విజయం, పుత్రలాభం, పరీక్షలలో ఉత్తీర్ణత, ఉద్యోగప్రాప్తి, కోరుకున్నవారితో వివాహం, రోగవిముక్తి, ఋణ విముక్తి, మీ జీవితం ఆనందకరంగా సాగుతుంది. ఆ తాంత్రిక ఉంగరం ఖరీదు 31 రూ.లు. మీ పేరుమీద సిద్ధి చేయబడిన ప్రత్యేకమైన శక్తిగల వెండి ఉంగరం ఖరీదు 91 రూ.లు. తపాలా ఖర్చులు అదనం.

VAISHANO DEVI ASHRAM (P.M.)
P.O. LAL BIGHA (GAYA)